

సోన్ : మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు



సారంగాపూర్ : మురళీధర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నేతలు



నర్సాపూర్(జీ) : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో అల్లోల దివ్యారెడ్డి

## 22 రోజులు కష్టపడండి..

# బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లోకి 300 మంది కాంగ్రెస్, బీజేపీ నేతలు
- లక్ష్మణచాందలో మంత్రికి బ్రహ్మరథం
- గ్రామగ్రామాన ముమ్మరంగా నేతల ప్రచారం

సోన్, నవంబర్ 6 : కార్యకర్తలు 22 రోజుల పాటు ప్రతి ఇంటి కెళ్లి సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. సోమవారం సోన్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన 300 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సాధిం చుకున్నా తర్వాత ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయని, మేము ఏమి పని చేసినా రైతులకు మేలు కోరే పని చేశామని పేర్కొన్నారు. నిర్మల్‌లో బీజేపీ పని చేసింది గుండు సున్నా అని ఏ ఒక్క ఊళ్లో కూడా రూపాయి పని చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో కనుమరుగైందన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్, జడ్పీ కో- అప్షన్ సభ్యుడు సుభాష్‌రావు, మండల ఇన్‌చార్జి ఆనంద్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ కన్వీనర్ మోహినొద్దీన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్యాణ్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌కుమార్, వకిల్, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, ముత్తార్, తదితరులున్నారు. నిర్మల్ మండలం ఎల్లారెడ్డిపేట్‌లో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ సునంద రాము, నాయకులు వెలుగు రాజేశ్వర్, అంబకంటి ముత్తన్న, సాంగ్వి వినోద్, అనంతపేట్ రాజేశ్వర్, కోటి లింగన్న, అంబేద్కర్ జన సంఘం నాయకులు పాల్గొన్నారు.



లక్ష్మణచాంద : మంత్రి పర్యటన సందర్భంగా కోలాటం ఆడుతున్న రాచాపూర్ గ్రామ మహిళలు

### అభివృద్ధిని చూసి పట్టం కట్టండి..

లక్ష్మణచాంద, నవంబర్ 6 : అభివృద్ధిని చూసి తిరిగి బీఆర్ఎస్‌కు పట్టంకట్టాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కనకాపూర్, వడ్యాల్, రాచాపూర్, పీచర, ధర్మారం, మల్లాపూర్, మునిపెల్లి, మాచాపూర్, పార్‌పెల్లి గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయా గ్రామాల ప్రజలు డప్పు వాయిద్యాలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో మంత్రికి మహిళలు విజయతిలకం దిద్దారు. మండంలోని వడ్యాల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ సైనికుడు తన నెల వేతనం రూ. 30 వేలను మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాతోపాటు మెడికల్ కళాశాలను మంజూరు చేశామని తెలిపారు. వడ్యాల్ గ్రామాన్ని నూతన మండలంగా చేయాలని గ్రామస్తులు కోరడంతో అధికారంలోకి రాగానే చేస్తానమని హామీ హామి ఇచ్చారు. ప్రతిపక్షాలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే మహిళల అభ్యున్నతి

నర్సాపూర్(జీ), నవంబర్ 6 : మహిళల అభ్యున్నతి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అల్లోల దివ్యారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఇంటింటా ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. నందన్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ చిన్నరామయ్య, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు కొంద్ర రమేశ్,ఆర్‌బిఎస్ మండల కన్వీనర్ గోపిడి గంగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు శంకర్, కో ఆప్షన్ మెంబర్ ఫసి, మైనార్టీ అధ్యక్షుడు మజార్, అమరేందర్, ఎంపీ జాబీర్, జుబేర్, కందగిరి మహేందర్, దొర రాజు, చింటు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లక్ష్మణచాంద : మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బాబాపూర్ గ్రామస్తులు

### బీఆర్‌ఎస్‌లో చేరికలు

దిలావర్‌పూర్ నవంబర్ 6 : దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, మైనార్టీ నాయకులు సోమవారం మంత్రి అల్లుడు రంజిత్ రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీ పార్టీలో పనిచేస్తున్న కోడె కృష్ణ ఆధ్వర్యంలోని ఆయన అనుచరులు, పలువురు మైనార్టీ నాయకులు పార్టీలో చేరారు. రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కోడె రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్న దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్దె అనిల్, అన్వర్‌ఖాన్, సాయి తదితరులున్నారు. కాగా కాల్వ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నాయకులు ప్రారంభించారు. బన్సపల్లి సహకార సంఘం చైర్మన్ పీవీ రమణారెడ్డి, మంత్రి అల్లుడు రంజిత్‌రెడ్డి ఆడెపు శ్రీనివాస్, కాల్వ నర్సారెడ్డి, నాయకులు పూజారం మహేశ్, చిన్నయ్య, నర్సయ్య, సాయన్న పాల్గొన్నారు.

### కౌట్ల(బీ)లో..

సానంగాపూర్, నవంబర్ 6 : కౌట్ల(బీ) గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఇందులో ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిరా నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు, నాయకులు పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దిలావర్‌పూర్ : కాల్వలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండల నాయకులు

## ఆలయంలో మంత్రి కుటుంబ సభ్యుల పూజలు



భీమన్న ఆలయం వద్ద మంత్రి కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ మండల నాయకులు

మామడ, నవంబర్ 6 : మండలంలోని పోతారం గ్రామంలో భీమన్న పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కోడలు అల్లోల దివ్యరెడ్డి,మంత్రి కూతురు పల్లవి, మంత్రి సోదరుడు అల్లోల దేవేందర్‌రెడ్డి భీమన్న గజాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పలువురు నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు

నిర్మల్ అర్బన్, నవంబర్ 6 : ఇటీవల జరిగిన పదోన్నతులు బదిలీల్లో భాగంగా పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన తొమ్మిది మంది ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయుల సహకారంతో ఉత్తమ మార్కులు సాధించేలా ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దారని వారి సేవలను గుర్తు చేశారు.బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గోవర్ధన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు రోజుల పాటు భుసరా బీట్ బంద్

భైంసా, నవంబర్ 6 : భైంసాలోని దీపావళి సందర్భంగా దుకాణాలను శుభ్రం చేయాల్సి ఉన్నందున బుధవారం నుంచి 14వ తేదీ మంగళవారం వరకు భుసరా బీట్ బంద్ ఉంటుందని మార్కెట్ కార్యదర్శి అడెల్లు పేర్కొన్నారు. రైతులు సహకరించాలని కోరారు.

## అల్లోల గెలుపు కోసం పాదరక్షాలు లేకుండా ప్రచారం

సోన్, నవంబర్ 6 : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గెలుపుకోసం సోన్ గ్రామ సర్పంచ్ తిరుక్కోవెల వినోద్‌కుమార్ పాదరక్షలు లేకుండా ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. సోన్‌లోని ఉదయం దత్తసాయి ఆలయంతో పాటు వివిధ ఆలయంలో పూజలు నిర్వహించి తదనంతరం పాదరక్షలు లేకుండా ప్రచారం నిర్వహించాడు. .

## సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ అర్బన్, నవంబర్ 6 : ప్రజలు షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఎస్ఐ సుమాంజలి సూచించారు. సోమవారం నిర్మల్‌లోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో షీటీం సేవలపై అవగాహన కల్పిం చారు.